# ప్రణాళికలు

## 5వ పంచవర్ష ప్రణాళిక

1. ఐదో ప్రణాళిక కాలం? **జ: 1974–79**

2. ఐదో ప్రణాళికను ఎప్పుడు రద్దు చేశారు?

**జ:1978**

3. ఏడాది ముందుగానే ముగిసిన ప్రణాళిక?

**జ:ఐదో ప్రణాళిక**

4. ఐదో ప్రణాళిక ముఖ్య లక్ష్యం?

**జ:పేదరిక నిర్మూలన**

5. ఐదో ప్రణాళిక పరివ్యయం (కేటాయింపులు)? **జ: ₹1353.7 కోట్లు**

6. ఐదో ప్రణాళికలో కేంద్రప్రభుత్వ సహాయం? **జ: ₹351 కోట్లు**

7. ఐదో ప్రణాళిక వాస్తవ వ్యయం?

**జ:₹1444.71 కోట్లు**

8. జాతీయ స్థాయిలో ఐదో ప్రణాళికను రూపొందించింది? **జ: డి.పి.ధర్**

9. ఐదో ప్రణాళికలో అత్యధిక కేటాయింపులు ఏ రంగానివి?

**జ:విద్యుత్ శక్తి (37.13 శాతం)**

10. ఐదో ప్రణాళికలో రెండు, మూడో ప్రాధాన్యతలు ఏ రంగాలకు ఇచ్చారు?

**జ:నీటిపారుదల – 31.58 శాతం**

**సామాజిక, కమ్యూనిటీ**

**సేవలు– 11.8 శాతం**

11. జాతీయ స్థాయిలో 20 సూత్రాల పథకాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?

**జ:1975, ఇందిరాగాంధీ**

12. రాష్ట్రంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, చేతి వృత్తుల వారికి ప్రత్యేక ప్రోత్సాహకాలు, గ్రామీణ బ్యాంకుల ద్వారా రైతులకు రుణాలు మొదలైన కార్యక్రమాలు దేనిలో భాగం?

**జ:20 సూత్రాల పథకం**

13. వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని 1976లో ఎక్కడ ప్రారంభించారు?

SAKSHI

జ:నేషనల్ అకాడెమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ అండ్ మేనేజ్‌మెంట్, హైదరాబాద్

14. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎప్పుడు స్థాపించారు? **జ: 1975-76**

15. మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్, మిథాని హైదరాబాద్‌లో ఎప్పుడు నెలకొల్పారు?

**జ:1975**

16. కాకతీయ, నాగార్జున యూనివర్సిటీలను ఎప్పుడు ఏర్పాటు చేశారు? **జ: 1976**

17. కేంద్రప్రభుత్వ రీసెర్చ్ లేబొరేటరీ ఐన సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలి క్యులర్ బయాలజీ (సీసీఎంబీ) ఎప్పుడు ప్రారంభించారు?

**జ:1977 (హైదరాబాద్‌లో)**

18. సీసీఎంబీని ప్రత్యేక సంస్థగా ఎప్పుడు గుర్తించారు? **జ: 1982**

19. హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రం ఎప్పుడు ప్రారంభమైంది? **జ: 1977**

20. ఆంధ్రప్రదేశ్ బీసీ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎప్పుడు ప్రారంభించారు?

**జ:1974**

21. ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎప్పుడు ప్రారంభించారు?

**జ:1974**

22. ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎప్పుడు ప్రారంభించారు?

**జ:1975**

23. ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎప్పుడు ప్రారంభించారు?

**జ:1976**

24. ఏ ప్రణాళికా కాలంలో ''రాష్ట్ర నీటి పారు దల అభివృద్ధి సంస్థ''ను నెలకొల్పారు?

**జ:ఐదో ప్రణాళిక**

25. రాష్ట్రస్థాయిలో ప్లానింగ్ కమిషన్ ఏ ప్రణాళికలో ఏర్పాటు చేశారు?

**జ:ఐదో ప్రణాళిక**

26. రాష్ట్రంలో మొదటిసారిగా చర్మకార పరిశ్రమాభివృద్ధికి కార్పొరేషన్‌ను ఏ ప్రణాళి కలో ఏర్పాటు చేశారు?

**జ:ఐదో ప్రణాళిక**

27. 1979లో గోదావరి బ్యారేజ్ అభివృద్ధికి ప్రపంచబ్యాంకు నుంచి ఎంత రుణాన్ని పొందారు? **జ: 45 బిలియన్ డాలర్లు**

28. ఇండియన్ డెయిరీ కార్పొరేషన్ సహకారంతో ''సంగమ్ డెయిరీ''ని ఎక్కడ ఏర్పాటు చేశారు?

**జ:జాగర్లమూడి (గుంటూరు జిల్లా)**

29. ఐదో ప్రణాళిక కాలంలో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కాలువల నిర్మాణం, ఆయకట్టు అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు నుంచి ఎంత రుణం తీసుకువచ్చారు? **జ: ₹35 కోట్లు**

30. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (NIRD)ని హైదరాబాద్‌లో ఎప్పుడు స్థాపించారు? **జ: 1977**

31. పాల పరిశ్రమ అభివృద్ధికి డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను హైదరాబాద్‌లో ఎప్పుడు స్థాపించారు? **జ: 1978**

## (వార్షిక ప్రణాళికలు 1978–80)

## నిరంతర ప్రణాళికలు

32. నిరంతర ప్రణాళికల రూపకర్త?

**జ:గున్నార్ మిర్డాల్**

33. గున్నార్ మిర్డాల్ రాసిన గ్రంథం?

**జ:ఏషియన్ డ్రామా**

34. భారతదేశంలో నిరంతర ప్రణాళికలు అమలు చేసిన ప్రభుత్వం? **జ: జనతా**

35. భారతదేశంలో నిరంతర ప్రణాళికల భావనను తయారు చేసింది?

**జ:ప్రొఫెసర్ లక్డావాలా**

36. ఎపుడు చూసినా ఐదేళ్ల కనిపిస్తూ, ప్రతి ఏటా మారే ప్రణాళిక?

**జ:నిరంతర ప్రణాళిక**

37. లక్ష్యాలు, కేటాయింపులు మారుతూ ఉండే ప్రణాళిక?

**జ:నిరంతర**

38. నిరంతర ప్రణాళికలు ఏ దేశంలో విజయవంతమయ్యాయి?

**జ:జపాన్**

39. ఐదో ప్రణాళికను ఏడాది ముందుగానే రద్దు చేసిన ప్రభుత్వం? **జ: జనతా**

40. నిరంతర ప్రణాళికల్లో భాగంగా ఎన్ని వార్షిక ప్రణాళికలు అమలు చేశారు?

**జ:రెండు** (1978–79, 1979–80)

41. నిరంతర ప్రణాళికల పరివ్యయం?

**జ:₹899 కోట్లు**

42. నిరంతర ప్రణాళికలకు కేంద్ర ప్రభుత్వం అందించిన మొత్తం? **జ: ₹481 కోట్లు**

43. నిరంతర ప్రణాళికల వాస్తవ వ్యయం?

జ:₹897 కోట్లు

44. రాష్ట్రంలో అనియత విద్య ఏ ప్రణాళిక కాలంలో ప్రారంభించారు?

జ:నిరంతర ప్రణాళికా కాలం (1979)

45. TRYSEM- Training for Rural youth for Self Employment ఎప్పుడు ప్రారంభించారు?

జ:1979 (నిరంతర ప్రణాళిక)

46. TRYSEM- పథకం ఎవరికి ఉద్దేశించింది?

జ:గ్రామీణ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువతకు

47. TRYSEM- పథకాన్ని 1999లో ఏ పథకంలో విలీనం చేశారు?

జ:స్వర్ణజయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజనలో

48. నిరంతర ప్రణాళిక చివరినాటికి అదనంగా ఎన్ని హెక్టార్లకు నీటి వసతి కల్పించారు?

జ:2,10,000 హెక్టార్లకు

## 6వ పంచవర్ష ప్రణాళిక

49. నిరంతర ప్రణాళికల తర్వాత అమలైన ప్రణాళిక?

జ:ఆరో ప్రణాళిక (1980–85)

50. ఆరో ప్రణాళికలో దేనికి ప్రాధాన్యమి చ్చారు?

జ:నిరుద్యోగ నిర్మూలన

51. ఆరో ప్రణాళికలో (పరివ్యయం) కేటాయింపులు?

జ:₹3,100 కోట్లు

52. ఆరో ప్రణాళికకు కేంద్ర ప్రభుత్వం అందించిన మొత్తం?

జ:₹1,045 కోట్లు

53. ఆరో ప్రణాళిక వాస్తవ ఖర్చు?

జ:₹3,237 కోట్లు

54. ఆరో ప్రణాళిక ప్రారంభంలో అత్యధిక కేటాయింపులు ఏ రంగానివి?

జ:నీటిపారుదల

55. ఆరో ప్రణాళికా కాలంలో వచ్చిన రాజకీయ మార్పు?

జ:ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం అధికారం లోకి వచ్చింది.

56. ఎన్‌టిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ రంగానికి అత్యధిక కేటాయింపులు చేసారు?

జ:సామాజిక కమ్యూనిటీ సేవలు

57. ఆంధ్రప్రదేశ్ ఆరో ప్రణాళికలో ఎంత శాతం సామాజిక కమ్యూనిటీ సేవలకు కేటాయిం చింది?

**జ: 27.29శాతం**

58. ఆంధ్రప్రదేశ్ ఆరో ప్రణాళికలో రెండో అత్యధిక కేటాయింపులు చేసిన రంగం?

**జ:నీటిపారుదల (26.8 శాతం)**

59. మూడో ప్రాధాన్యతా రంగం?

**జ: విద్యుత్ (23.04)**

60. ఆంధ్రప్రదేశ్ ఆరో ప్రణాళిక అభివృద్ధి లక్ష్యం?

**జ:5.2 శాతం**

61. ఆంధ్రప్రదేశ్ ఆరో ప్రణాళిక వాస్తవంగా సాధించిన లక్ష్యం?

**జ:5.54 శాతం**

62. ఆంధ్రప్రదేశ్ ఆరో ప్రణాళిక ఫలితం?

**జ:విజయవంతమైన ప్రణాళిక**

63. ఆంధ్రప్రదేశ్‌లో ప్రణాళిక వికేంద్రీకరణ ఏ ప్రణాళికతో ప్రారంభమైంది?

**జ:ఆరో ప్రణాళిక**

64. ప్రణాళిక వికేంద్రీకరణ పద్ధతిలో భాగంగా వేటిని ఏర్పాటు చేశారు?

**జ:జిల్లా ప్రణాళికా మండళ్లు**

65. 20 సూత్రాల పథకం అమలుకు విశేష కృషి చేసిన ప్రణాళిక?

**జ:ఆరో ప్రణాళిక**

66. ప్రణాళిక వికేంద్రీకరణ పద్ధతిలో భాగంగా జిల్లా ప్రణాళిక మండళ్లకు ఎంత మొత్తం నిధులు కేటాయించారు?

**జ:ప్రతి జిల్లాకు కోటి చొప్పున 23 జిల్లాలకు ₹23 కోట్లు(1984లో)**

67. జిల్లా అభివృద్ధి పథకం ఎప్పుడు ప్రారంభించారు?

**జ:1984**

68. గ్రామీణ ప్రాంత ఆరోగ్య సౌకర్యాలు పెంపొందించడానికి 100 ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌ను ఎప్పుడు ప్రారంభించారు?

**జ:1984**

69. 15 సూత్రాల ప్రగతి పథకాలను ఎవరి కోసం ప్రవేశపెట్టారు?

**జ:నిమ్నజాతుల అభివృద్ధికోసం 1984లో**

70. నిరుపేదలకు ₹ 2 కిలో బియ్యం, ఉచితంగా జనతా వస్త్రాల పంపిణీ కార్యక్రమం దేనిలో భాగంగా అమలు చేసారు?

**జ:1984లో ప్రగతి పథం కార్యక్రమం**

71. రాష్ట్రంలో ఉచిత మధ్యాహ్న భోజన పథకం ఎప్పుడు ప్రారంభించారు?

**జ:1984 (35 లక్షల మంది బడిపిల్లలకు)**

72. జాతీయస్థాయిలో ఉచిత మధ్యాహ్న భోజన పథకం ఎప్పుడు ప్రారంభించారు?

**జ:1995**

73. జిల్లా సాధారణ ప్రణాళికలను మొదట ఎప్పుడు ప్రవేశపెట్టారు?

**జ:1984-85**

74. Sponz Iron Industry ఎక్కడ ప్రారంభించారు?

**జ:1980లో ఖమ్మం జిల్లా పాల్వంచ**

75. A.P. పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య ఎప్పుడు ప్రారంభించారు?

**జ:1981**

76. A.P. స్టేట్ టెక్నికల్ ఎడ్యుకేషన్ బోర్డ్ ఎప్పుడు ప్రారంభించారు?

**జ:1981**

77. A.P. స్టేట్ కో ఆపరేటీవ్ రూరల్ ఇరిగేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎప్పుడు రిజిస్టర్ చేశారు?

**జ:1981, హైదరాబాద్‌లో**

78. A.P. వాషర్‌మెన్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్ ఎక్కడ ఏర్పాటు చేశారు?

**జ:1982 హైదరాబాద్‌లో**

79. A.P. స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎప్పుడు ఏర్పాటైంది?

**జ:1985**